REGD. NO.A. 40 విడి ప్రతి 0-2-0 18-1-57 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 29 ⁝ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ⁝ సంచిక 3

# మంత్రివర్గ విస్తరణకు శనిదోషం పట్టిందా ?

## ఈ వారంలో జరుగకుంటే, ఎన్నికలయ్యేవరకు యీ ప్రసక్తి లేనట్టే!

### భగవంతరావువలె నిరాకరిస్తాడనుకొని ఆహ్వానిస్తే వెంకటయ్య అంగీకరించి కూచున్నాడు!!

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణకు శని దోషం పట్టిందా అని సందేహముగా వుంది. ఏ రాజకీయ నాయకుని పలుకరించినా, 'ఏమో' అంటున్నాడేగాని, యిదివరలో లాగా నిబ్బరంగా సమాధానం చెప్పలేక పోతున్నాడు. సంక్రాంతి పండుగలోగానే మంత్రి అవుతాడనుకున్న శ్రీ వెంకటయ్యగారి జాతక ప్రభావమెట్లుంటుందో యెవ్వరూ వూహించలేకున్నారు. ఈ శుక్రవారంలోపు శ్రీ వెంకటయ్య మంత్రిగా కాకపోతే, ఎన్నికలయ్యేదాకా ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం 'శేగా' లోనే (13మందిరు) సాగిపోతుం దనుకుంటున్నారు. "పలు శ్రీ అలగాని భగవంతరావు వలెనే వెంకటయ్య గారుగూడ 'సహాయ నిరాకరణం' చేస్తారనే

మా హైదరాబాద్ విలేఖరి

నమ్మకంతో ఆహ్వానం పంపితే, కొంపగడువు పదిరోజులు పూర్తిగాకముందే, ఆహ్వానాన్ని అంగీకరిస్తూ జవాబుగూడ వ్రాసేశారట. దానితో వచ్చిపడిందిచావు. వెంకటయ్య కేవలం లోక్ సత్యంమనిషి గాదు. అసలు లోక్ పార్టీవాడు కాదనలేరు. లోకేతరులచేతగూడ మంచివారుఅనిపించుకోగల లోక్ వ్యక్తి శ్రీ వెంకటయ్య. కాబట్టి ఆయన్ను మంత్రిగా తీసుకున్నా ప్రభుత్వానికి, ప్రభుత్వవర్గానికి వచ్చే ప్రమాదమూ లేదు; లోక్ వర్గానికి వొరిగేదీ లేదు. ఇలాంటి నిరపాయుడనే మంత్రివర్గములో చేర్చుకోవాలనుకున్నారు.

కాని 'తెలంగాణా రాహువు' అడ్డుపడ్డట్లుంది. ఆ ధ్రీ. తెలంగాణా నాయకులమధ్య జరిగిన 'పెద్దమనిషి ఒప్పందం' ప్రకారం ఆంధ్రమంత్రులు ఆరుగురైతే, తెలంగాణా మంత్రులు నలుగురుండాలి. ఈ లెక్కన శ్రీ వెంకటయ్య మంత్రివర్గంలో చేరితే మాటీ ఆంధ్రప్రాంతంవారు తొమ్మిదిమంది మంత్రులవుతారు. అపుడు తెలంగాణానుంచి ఆరుగురు మంత్రులుండాలి. అంటే శ్రీ వెంకటయ్య మంత్రివర్గంలో చేరాలంటే, ఆయనతో పాటు గనే పదిహేనోమంత్రి (తెలంగాణా ప్రతినిధి) ప్రమాణస్వీకారంగూడ జరగాలి. ఈ విషయమై యితర తెలంగాణా మంత్రులందరికన్నా 'ముఖ్యంగా' శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు, చాలా పట్టుదలగా వున్నారు.

'ఒప్పందం' ప్రకారం తెలంగాణాకు "ఉపముఖ్య మంత్రి" పదవి యెగబెట్టారు. తిరిగి ఇప్పుడు 'మంత్రివర్గ కోటా' విషయంలో కూడ అన్యాయం జరిగేట్లయితే "సహించలేము" అంటున్నారట. ఇంకో అడుగు ముందుకుపోయి, చెన్నారెడ్డి కేవలం రంగా శిష్యుడు కాదని, "రంగా సహచరుడు" గా వుంటూవచ్చాడని, అదీ రాజకీయావసరాల దృష్ట్యా వారిద్దరి సాహచర్యంలో అడపాదడపా శాంతిమ్యాలుగూడ వుంటూవుండేవని, కాబట్టి అతన్ని మంత్రివర్గములోనికి తీసుకొనవటంద్వారా సంజీవరెడ్డిగారు చెన్నారెడ్డిని తిన్నపైపు మళ్ళించుకోవటం అసాధ్యం కావాలదని, చూచాయగా, శ్రీ చెన్నారెడ్డిగారి నిర్లక్ష్యతాంగీకారంతోనే, తెలియపరచారట.

కాని చెన్నారెడ్డిని మంత్రిచేసేట్లయితే, మేము 'బంధ్యాలు' తెంపుకుంటామంటారట శ్రీ రాజా—కె. వి. వ్యయం.

ఈ పేచీమధ్య 'వెలుగు మార్గం' కానక, కల్లోలితుడౌతున్నారు శ్రీ సంజీవరెడ్డి. బహుశః ఈ కల్లోల ఫలితంగా, తెలంగాణా యెన్నికలన్నీ అయ్యేదాక, అసలు మంత్రివర్గ విస్తరణసమస్య ప్రసక్తి యిక రాకుండానే వాయిదా వేసినా వేయవచ్చు. అందువల్ల వెంకటయ్య 'అదృష్ట' జాతకం యెట్లుంటుందో యెవ్వరూ చెప్పలేకున్నారు! అయితే యీ వారంలో మంత్రివుతాడు. ఒక వేళ మంత్రి అయినాగూడా శ్రీ ఓటూరు రెడ్డి అమమాపాల మంత్రియితే, యీయన ముచ్చటగా మూడు మాసాల మంత్రేఅని ఒక పుకార్!

# తెలంగాణా జిల్లాలు మంత్రుల పంపకం

## తెలంగాణా ఎన్నికలు: మంత్రుల పంపకం

తెలంగాణాలో యీసారి యెన్నికలు మహా జోరుగా జరుగబోతున్నాయి. కాంగ్రెసుకు సంబంధించినంతవరకు, నాయకులు, మంత్రులు యెవరు, యే యే జిల్లాలలో కేంద్రీకృత ప్రచారం చెయ్యాలనే విషయం అప్పుడే నిర్ణయమైపోయింది. మంత్రులు అందరూ తలా ఒక జిల్లా పంచుకున్నారు. కమ్యూనిస్టుల పుట్టిల్లనుకున్న నల్గొండజిల్లా శ్రీ పంతీవయ్య భుజస్కంధాలపై బడిందట. కాంగ్రెసులోని అంతరంగిక గూర్పు కుట్రలకు పెట్టినపేరైన నిజాంబాద్ జిల్లా భారం శ్రీ తిమ్మారెడ్డిగారిపై బడింది. ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు అన్నిజిల్లాలు తిరుగుతారట. ఇట్లే ఒక్కొక్క మంత్రికి ఒక్కొక్క జిల్లా కేటాయించుకున్నారు.

ఏ జిల్లాకాజిల్లాలోని కాంగ్రెసు అభ్యర్థులందరి సమావేశం ఏర్పాటుచేసి, "ప్రచార యంత్రాంగము"ను చురుకుగా నడిపే విషయమై సమాలోచనలు జరుపుకుంటున్నారు. చాలాచోట్ల "పల్లెపడుచు" అభ్యర్థులను ఒక 'సెట్టు'గా 'లింకు'చేసి, సమష్టి ప్రచారసన్నాహాలు జరిపించే విషయమై ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పైకి యీ రకంగా ప్రయత్నాలు జరుగుతున్నా, లోలోన 'ప్రత్యేక్షిగ్రాపుకు' చెందిన వారిని ఓడించుటలో కాంగ్రెసేతర పార్టీల అభ్యర్థులకు 'పరోక్షసాయం' చేసే విషయమై చాలా నియోజకవర్గాలలో 'గుసగుసలు' సాగుతున్నాయి.

అసలే మొత్తం 105 స్థానాలలో షుమారు 60, 70 స్థానాలలో ముఖాముఖి పోటీ వుంటుం దనుకుంటున్నారు. కమ్యూనిస్టు గ్రూపు P. D. F. వారు 50 స్థానాలకు అభ్యర్థులను పెడుతున్నారు. వీరిలో 38 మంది ఫక్తు కమ్యూనిస్టులే. ఇవిగాక 25, 30 స్థానాలలో ప్రజాసోషలిస్టు పార్టీవారున్నారు. వీరందరి మధ్య ఎన్నికల ఒప్పందంవుంది. కాని సోషలిస్టు, కార్మిక, కర్షక పక్షంవారితో ఎన్నికల ఒప్పందం లేనుకాబట్టిన్నీ; వారికిగూడ యీ నియోజకవర్గాలలోనే హెచ్చు ప్రాబల్యం వుంటుంది కాబట్టిన్నీ యీ మొత్తం 80 స్థానాలలో ఇరవైస్థానాలకు త్రిముఖపోటీ వుండవచ్చు. ఇరవైస్థానాలలో స్వతంత్రులు గూడ వుండవచ్చు.

యిప్పటివరకు ఊహించగల అంచనాల ప్రకారం మొత్తం 105 స్థానాలకు పోటీలు యిట్లుండవచ్చును.

| | |
|---|---|
| కాంగ్రెసుకు పోటీలేని స్థానాలు | వుంటే.గింటే 2 లేక 3 |
| కాంగ్రెసుతో ముఖాముఖి పోటీ జరిగేవి. | 60 స్థానాలు |
| త్రిముఖ పోటీలు | 25 ,, |
| బహుముఖ పోటీలు | 20 ,, |

యీ విధంగా జరిగే తెలంగాణా ఎన్నికల పోటీలలో కాంగ్రెసుకు గెలుపుమాత్రం తథ్యం. ముఖాముఖి పోటీజరిగే చోట్లకూడా సగానికిపైగానే కాంగ్రెసు గెలుచుకోగలదు. త్రిముఖ, బహుముఖ పోటీలు జరిగేచోట్ల నాల్గింట మూడువంతుల సీట్లు గెల్చుకోవటం తథ్యం.

---

## నెల్లూరు, మార్కాపురం ఎన్నిక తేదీలు

ఆంధ్ర, తెలంగాణాలలో ఫిబ్రవరి ఎఫ్ మొదలు మార్చి 11 లోగా అయిదు దఫాలుగా పోలింగు జరుగుతుంది. ఒక్కొక్క నియోజకవర్గంలో ఒకేసారి గాకుండా దఫాలుగా జరుగునట్లు ఏర్పాటు చేశారు.

నెల్లూరు, మార్కాపురం పార్లమెంటు నియోజకవర్గాలలో చేరిన అసెంబ్లీనియోజకవర్గాలలో యీ క్రింద వివరించిన తేదులవారీగా పోలింగు జరుగుతుంది.

ఫిబ్రవరి 25

దర్శి, వెంకటగిరి

మార్చి 1

పల్నాడు, పొదిలి, ఉదయగిరి, నెల్లూరు

మార్చి 4

కనిగిరి, ఎర్రగొండుపాలెం, కావలి

మార్చి 7

కందుకూరు, బుచ్చిరెడ్డిపాలెం, సర్వేపల్లి

మార్చి 11

మార్కాపురం, కోవూరు, ఆత్మకూరు, గూడూరు

## నెల్లూరులో విద్యామంత్రి

[2-వ పేజీ తరువాయి]

అందువల్ల విద్యాస్థాయి పడిపోతున్న దన్నారు. ఎయిడెడ్ పాఠశాలాధిపతులు కొందరు కొన్ని అక్రమాలకు పాల్పడుతున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పారు.

ఛైర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారికి స్వాగతం చెప్పుతూ, మున్సిపాలిటీ నిర్వహణలో ప్రస్తుతం 24 ప్రాథమిక పాఠశాలలు కలవని, ప్రభుత్వ కళాశాల 16 పాఠశాలలతో చేర్చి, 40 పాఠశాలలు కాగలవని చెప్పారు. రెండవ ప్రణాళిక క్రింద పాఠశాలల భవన నిర్మాణానికి 2 లక్షల 30 వేలు ప్రభుత్వం ఖర్చు చేయ దలచిందని, కాని స్థానికాభివృద్ధి ప్రణాళికల క్రింద పట్టణాభివృద్ధి కార్యాలకు ప్రభుత్వ సహాయం నిరాకరించ బడుతున్నదని, యిప్పటికే మున్సిపాలిటీ ఆర్థిక దుస్థితి ఎదుర్కొంటున్నదని, కాబట్టి స్థానికాభివృద్ధి పథకముల క్రింద సహాయం మున్సిపాలిటీలకు ప్రభుత్వం కల్పించాలని కోరారు.

శ్రీ వేగూరు వెంకటప్పయ్యగారు వందన సమర్పణం చేశారు.

### రాయబారములు

జిల్లా టీచర్సు గిల్డు ప్రతినిధులు, రహదారి బంగళాలో విద్యాశాఖమంత్రిని కలుసుకొని మెమోరాండం సమర్పిస్తూ ఉపాధ్యాయుల పరిస్థితులను బాగుచేయాలని కోరారు. శ్రీ వేగూరు వెంకటప్పయ్య, సెంట్ పీటర్సు హైస్కూలు హెడ్మాస్టరు. పి. వి. యల్. నరసింహారావుగారలు మంత్రిగారికి మెమోరాండం సమర్పిస్తూ, హెడ్మాస్టర్లకుద్దేశించిన స్పెషల్ అలొవెన్సు పెట్టు చాల యిబ్బందిగా వుందని, యీ పెట్టు ప్యామగావటానికి హెడ్‌మాస్టర్లకు కొంత కాలవ్యవధి కల్పించాలని చెప్పారు.

—మా. వి

## గ్రామోద్యోగుల మహాసభ

[2 వ పేజీ తరువాయి]

సంఘ కార్యవర్గ సమావేశం గత 29 తేదీ గూడూరు కరణంగారియింట, శ్రీ వల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

తాలూకా గ్రామోద్యోగుల సౌకర్యార్థం, గూడూరులో ఒక వసతిగృహాన్ని నిర్మించుకొనుటకు తూర్పు గూడూరు సర్వే నెం. 1787/A-28లు 16 సెంట్లను మంజూరు చేయవలసిందిగా కలెక్టరుగారిని కోరుతూ; ప్రభుత్వం గ్రామోద్యోగులకు కల్గించిన విద్య, వైద్య, బత్తా వగైరా సౌకర్యాలు యీ తాలూకాలో ఇప్పటికీ అమలుజరపబడలేదని; విద్య విషయంలో ఎన్. జి. ఓ.ల కన్సెషన్ ఫారాలు గ్రామోద్యోగులకు చెల్లవంటూ హెడ్మాస్టర్లు కాలయాపన చేస్తున్నారని, ఆగష్టు నెల నుండి యిప్పటివరకు కట్టిన జీతాలను యికముందు కట్టవలసినవాటికి అడ్జస్టు చేసుకోవలసినట్లు వుత్తర్వులు చేయవలసిందిగా కలెక్టరుగారిని కోరుతూ; వుచితవైద్యం విషయంలో అనుసరించవలసిన పద్ధతినిగూర్చి వివరించవలసిందని; యిప్పటివరకు బత్తాలు యివ్వలేదని యికమీదనైనా యివ్వవలసిందని; ఎన్నికలు స్వాధీనం చేసుకున్నప్పటినుండి గాక, గత జూలైనుండి ఆ గ్రామాధికార్లకు జీతాలు చెల్లించడానికి నిరాకరించారని తెలుపుతూ, గ్రామాధికార్ల విషయంలో దయ్యి కొరత కారణాన్ని తెల్పాలనకున్నని కోరుతూ; రైత్వారీలోవలె ఎస్టేటు గ్రామోద్యోగులకు కూడా శాశ్వతలను యివ్వాలని; పదాలంలో అవసరమైన ఫారాలను సరఫరా చేయకుండా పనికేలుకేదని ఒత్తిడి చేయుటం తగదని తీర్మానాలు గావించబడ్డాయి.

—పి. వి.

## సినిమా వార్తలు

(7-వ పేజీ తరువాయి)

### "జయశ్రీ"లో—శివరావు

జయశ్రీ ఫిలిమ్స్‌వారు నిర్మిస్తున్న పౌరాణిక చిత్రం "శబరి"లో హాస్యనటుడుగా శివరావు బుక్ చెయ్యబడ్డాడు. చిత్రపరిశ్రమలో వెనకపడ్డ శివరావు మళ్ళీ బలం పుంజుకొని ముందంజ వెయ్యడం సంతోషించదగ్గ వార్త. ప్రతిభావారి "దొంగలున్నారు జాగ్రత్త"లో కూడా శివరావు నటిస్తున్నాడు. సెల్వకోటి ప్రొడక్షన్సువారి "స్వయంప్రభ"లోనూ ప్రముఖ పాత్రనే నిర్వహిస్తున్నాడు. మాజాన్ నిర్మిస్తున్న పంచభాషా చిత్రం "దేవసుందరి"లో శివరావు హాస్యనటన మళ్ళీ జనరంజకతని అందుకొంటుందని అనుకోవచ్చు.

### చిత్రసీమకి-కొత్తకవి ఎరవాక ఆదిశేషారెడ్డి

పొన్నలూరి బ్రదర్సు నిర్మాతలుగా నిర్మిస్తున్న వాహినీవారి "భాగ్యరేఖ" చిత్రంతో చిత్రసీమలోకి ఒక కొత్తయువకుడు కవిగా పరిచయం అవుతున్నాడు. అందులో జానకి, రేలంగికలిసి పాడినపాట ఈ కొత్తకవి రచనే. యితనిపేరు ఎరవాక ఆదిశేషారెడ్డి. మనోరంజని అనే ఖండకావ్యాన్ని, జయశ్రీరామ శతకం అనే ఏకప్రాస శతకాన్ని రచించాడు. సంస్కృతాంధ్రాంగ్ల హిందీభాషలలో మంచి ప్రవేశంగల రచయిత. పొన్నలూరివారి ద్వితీయచిత్రం 'సోదరి'కి కూడా కొన్నిపాటలు వ్రాస్తున్నట్లు తెలుస్తోంది. చిత్రసీమలో కవిగా సుస్థిరమైనస్థానాన్ని సంపాదించుకొని ప్రోత్సహించిన వసంతకుమారరెడ్డిపేరుని నిలబెడతాడని ఆశిద్దాం.




### పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

#### ఉత్తరాయణ గతరవిఫలమ్

దేశకాల పరిస్థితులు అన్నివిధాలా క్షేమకరమైన విప్లవ, సుఖసుభిక్ష ప్రశాంతియుతంగా యుండుట దుర్లభమని చెప్పవలసియున్నది.

#### జనవరి తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 19. | శని | చవితి | రా. | 3-24 గం॥వ |
| 20. | ఆది | పంచమి | రా. | 12—58 ,, |
| 21. | సోమ | షష్ఠి | రా. | 11—20 ,, |
| 22. | మంగళ | సప్తమి | రా. | 9—40 ,, |
| 23. | బుధ | అష్టమి | రా. | 8—22 ,, |
| 24. | గురు | నవమి | రా. | 7—44 ,, |
| 25. | శుక్ర | దశమి | రా. | 7—34 ,, |

# ఎలక్షన్ ముచ్చట్లు

* * * చిత్రగుప్తుడు * * *

## బుచ్చిరెడ్డిపాళెం జాబు

బుచ్చిరెడ్డిపాళెంనుండి అవుల శేషారెడ్డి గారు 15 తేదీన ఒక వుత్తరం వ్రాస్తూ దానిలో 11–11–57 జమీన్ రైతులో రామచంద్రారెడ్డి గారి ఎలక్షన్ గూర్చి గిరిగారు, వెన్నెలకంటి రాఘవయ్యగారితో చెప్పిన విషయాన్ని గూర్చిన ప్రకటనను శ్రీ రామచంద్రారెడ్డిగారికి చూపించి వారి అభిప్రాయమడుగగా, వారు "అది కేవలము కల్పన. నిజమేమిటో తెలిసికొనదలచియుండిన శ్రీ గిరిగారికే ముందుగ వ్రాసియుండిన బాగుగ యుండెడిది." అని చెప్పినట్లు వ్రాసిరి.

మరిన్ని శేషారెడ్డిగారు తన స్వంత అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ "ముందుగా నిజమును రూఢిపరచుకొని తర్వాత దానిని ప్రకటిస్తే, అవసరమైన విమర్శస్తే పక్రమముగ యుండెడిది. వివేకముకూడాను అని నేను అభిప్రాయపడుచున్నాను" అని వ్రాస్తున్నారు. న్యాయవాది, ఒకప్పుడు మద్రాసు అసెంబ్లీ సభ్యుడు, పార్లమెంటరీ కార్యదర్శి, అఖిలభారత ఆదివాసి సేవాసంఘ సభ్యులైన ఒక ప్రముఖవ్యక్తి వెన్నెలకంటి రాఘవయ్యలాంటివారు చెప్పిన విషయాన్ని దృఢపరచుకోవడానికి గిరిగారికి వ్రాయవలసిన అవసరం లేదనుకుంటాము. అది అబద్ధమైతే శ్రీ రామచంద్రారెడ్డి కాదని ఖండిస్తే సరిపోవును. దానిమీద అవసరమైతే గిరిగారికి వ్రాయవచ్చు. అంతేగాని, రాఘవయ్యగారి మాటమీద దృఢపరచుకొని ప్రకటించవలసిన అవసరం లేదు. శేషారెడ్డి వివేకం ప్రకారమైతే రామచంద్రారెడ్డిగారు తనతో చెప్పినారనే మాట గూడ రామచంద్రారెడ్డిగారికి వ్రాసి, వారివల్ల దృఢపరచుకొని తర్వాత నేగదా యిది ప్రకటించవలసియుంటుంది. అప్పటికి వీరి వివేకం మాత్రం ఏది? అసలు యీ విషయాన్ని శేషారెడ్డిగారు ఎందుకు వ్రాయవలెను? అది అబద్ధమైతే శ్రీ రామచంద్రారెడ్డిగారే స్వయంగా పత్రికా ప్రకటన యివ్వరా? అంతమాత్రపు వివేకమైనా శేషారెడ్డిగారికి వుండవద్దా? ఏని ప్రకారం రామచంద్రారెడ్డిగారి ప్రకటనగా ఎవరు భావిస్తారు? అవసరమైతే శేషారెడ్డిగారే గిరిగారికి వ్రాసి ఆ సమాధానాన్ని మాకు తెలిపితే మేము వందనములతో ప్రకటిస్తాము. అది వివేకంగూడాను.

* * *

## ఎలక్షన్ వార్తలు

నెల్లూరు, మార్కాపురం పార్లమెంటరీ నియోజక వర్గాల కు రెంటికీ సంబంధించి నెల్లూరు జిల్లా కలెక్టరుగారే రిటర్నింగ్ ఆఫీసరుగా వుంటారని తెలుస్తున్నది.

* * *

నామినేషన్లు 20 తేదీనుండి దాఖలుచేయవచ్చుననీ, నామినేషన్లకు ఆఖరుగడువు జనవరి 29 తేదీ అని అంటున్నారు.

* * *

నెల్లూరు జిల్లాకు సంబంధించి అసెంబ్లీ నియోజకవర్గాలలో మార్పులు కలిగినవి. 14 నియోజక వర్గాలను 13 నియోజకవర్గాలకు తగ్గించారు. వందిపాడు నియోజకవర్గము కావలి నియోజకవర్గంలో కలిపివేసి, దానిని ద్విసభ్యనియోజకవర్గంగామార్చి ఒక జనరలు, ఒకరిజర్వుడు (షెడ్యూల్డుజాతులకు) స్థానాలుగా ఏర్పరచారు.

* * *

## ప్రతిపక్షాల సన్నాహాలు

కమ్యూనిస్టు, సోషలిస్టు, ప్రజాసోషలిస్టు, ప్రజాపార్టీలు కలసి 16, 17 తేదీల్లో సమావేశమై కాంగ్రెసుకుపోటీగా అభ్యర్థిని నిర్ణయించే విషయమై సమాలోచించారు. శివకోటారెడ్డిగారిని ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ — యిరుపక్షాలు సూచించాయట. 16 తేది సాయంత్రం శివకోటారెడ్డిగారిని నెల్లూరు[illegible] అభ్యర్థిగావుండమని కోరారనీ, 21 తేదివరకు వ్యవధి కావాలని చెప్పారని తెలుస్తున్నది.

17 తేదీ కమ్యూనిస్టులు శివకోటారెడ్డి గారిని కలసికొని మాట్లాడినారనీ, శివకోటా రెడ్డిగారిని నిలబెట్టడం కమ్యూనిస్టుపక్షానికి —[illegible]

## బర్మాలోని తెలుగుపత్రికలు

(3 వ పేజీ తరువాయి)

గాని, తెలుగు వెలుగును దాచిగాని యుండలేదు. స్వయ ప్రయాసలను లెక్కించక దినవార పత్రికగా ప్రకటింపబడుతూ వేవున్నది.

### తెలుగుబిడ్డ

వలసాంధ్రుల శుభోదయమును ఆశించి, బర్మాదేశములో ఆంధ్రుల సర్వాంగ గౌరవమును నిలుపుటకు తెలుగు ప్రజానీకానికి ఆర్థిక రాజకీయ సాంఘిక విజ్ఞాన రంగాలలో సేవచేయాలనే ఉత్తమాశయముతో శ్రీ కె. శ్రీనివాసులునాయుడుగారు పోషకులుగా తెలుగుబిడ్డ జన్మించి, క్రమ క్రమముగా బర్మా ఆంధ్రుల హస్తాలలో పెరిగి పెద్దదగుచున్నది. కొన్నాళ్ళు దినవార పత్రికగా ప్రయోగమించి ఆర్థికలోటు అడ్డుకున్నందున తిరిగి వెనుకకుమళ్ళి వారపత్రికగా నిలిచి నిస్సహాయులుగానున్న తెలుగు జనాలకు నైతిక స్థైర్యమును కలిగిస్తూ వివిధరంగాలలో అవిరళ కృషి గావించుచున్నది. బర్మా ఆంధ్రులకు కేంద్రభవనము కావాలని, అందులకు ఐక్యతే అవసరమని యెలుగెత్తి తన అభిప్రాయములను నిర్మొహమాటముగా చాటుకుంటూ వ్యాపారదృష్టితోగాక సంఘసేవాభిలాషిగా అందరి ప్రశంసల నందుకొంటున్నది. (సశేషం)


== నెల్లూరు శ్రీ వెంకటేశ్వర టాకీస్‌లో ==





Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore.